క్లుప్తంగా

విద్యార్థులకు వైద్య పరీక్షలు



మల్దకల్: బాలికలు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యురాలు స్వరూపరాణి సూచించారు. బుధవారం స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు తెలియచేశారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, వైద్య సిబ్బంది శ్రీధర్, వెంకటస్వామి, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ పోటీలు ప్రారంభం



అయిజ: మండలంలోని సింధనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గోవిందమ్మ రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సోమశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేద్దాం



అయిజ: దళిత జర్నలిస్ట్ ఫోరం 10 రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దామని ఆ సంఘ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి హాజరై మాట్లా డారు. ఈ నెల 19న హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించనున్న మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు మునిస్వామి, కుర్మన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌పో పోస్టర్ల ఆవిష్కరణ



గట్టు: హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఫోటో ఎక్స్‌పో పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలో ఫోటో గ్రాఫర్లతో కలసి మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ విడుదల చేశారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లోని ఓం కన్వెన్షన్ నర్సింగ్‌లో ఫోటో ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహిస్తున్న తెలిపారు.ఎగ్జిబిషన్‌కు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, సంఘం సభ్యులు పోలన్న, మల్లేష్‌గౌడ్, అంజి, భరత్‌కుమార్, లక్ష్మన్న పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



ధరూరు: మండలంలోని ఉప్పేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుడెందొడ్డి పాఠశాలను బుధవారం ఎంఈఓ రవీంద్రబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సాయన్న పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అందజేత

కేటీదొడ్డి: ధరూర్ మండలం అల్లపాడు గ్రామానికి చెందిన సిద్ధూ అనే వ్యక్తి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బుధవారం ఎస్‌ఐ శ్రీనివాసులు అందజేశారు. 4 నెలల క్రితం పోగొట్టుకోవడంతో గతంలో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్‌లో ద్వారా ట్రేస్ చేసి అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే ప్రాణాలు హరి



నందిన్నె- రాయచూర్ రోడుల్లో నందిన్నె వద్ద పాడుబడిన బావి

- ప్రమాదకరంగా పాడుబడిన నేలబావులు
- రోడ్ల పక్కన పొంచి ఉన్న ప్రమాదం
- బావిలో పడుతున్న మూగజీవాలు
- పూడ్చాలని కోరుతున్న ప్రజలు

కేటీదొడ్డి: రహదారుల పక్కన, ఇళ్ల మధ్యలో ఉన్న పాడుబడిన నేలబావులు బెంబేలెత్తిస్తున్నాయి. పాడుబడిన బావుల వద్ద కనీసం రక్షణ కంచెలు, సూచికలు కూడా లేకపోవడంతో రాత్రుళ్లు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయందోళన చెందుతున్నట్లు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పక్కన ముళ్ల పొదల్లో

మండలంలోని పాతపాలెం- గంగన్‌పల్లి రోడ్డు పక్కనే ఉన్న నేలబావి ముళ్ల కంపలతో నిండుకొని ఉంది. వెంకటాపురం- పాగుంట వెళ్లే రహదారిని ఆనుకొని మరో బావి ఉంది. పాగుంట- ముసల్‌దొడ్డి గ్రామాల మధ్య వివిధ గ్రామాలు, ఇళ్ల మధ్యలో ఉన్న నేలబావులతో పెద్ద సమస్యగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమిత్యాల స్టేజీ వద్ద రోడ్డుకు పక్కనే ఉన్న బావి ప్రమాదభరితంగా ఉంది.

మూగజీవాలు బలి

గంగన్‌పల్లి- పాతపాలెం రోడ్డు పక్కన బావిలో ద్విచక్ర వాహనాదారుడు అదుపుతప్పి పడి గాయాలపాలయ్యాడు. అదే విధంగా బావుల్లో గేదేలు, పశువులు పడి మృత్యువాత పడినట్లు పశు యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు, ఇళ్ల మధ్యలో ఉన్న పాడుబడిన బావుల పూడ్చి వేయాలని లేదా రక్షణ కంచె ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పడితే ప్రాణం పోవాల్సిందే



మండలంలోని చాలా చోట్ల రహదారి పక్కన ప్రమాదకరంగా నేల బావులు ఉన్నాయి. ముఖ్యంగా రాత్రుళ్లు వాహనాలు అదుపుతప్పి పడితే ప్రాణాలు పోవాల్సిందే. గతంలో బావుల్లో పడినవారు ప్రాణాలు కోల్పోయినా ఘటనలు ఉన్నాయి. తక్షణం బావుల వద్ద కంచె లేదా పూడ్చి వేయాలి. – నగేష్, నందిన్నె

బావులను గుర్తిస్తాం

మండలంలో ప్రమాదకరంగా ఉన్న పాడుబడిన బావులను గుర్తిస్తాం. సర్వే నంబర్లతో పాటు నివేదికలు సిద్ధం చేసి ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై నిర్ణయం తీసుకుంటాం. ప్రమాదకరంగా ఉన్న బావుల వద్ద కంచె, లేదా పూడ్చి వేసేందుకు చర్యలు తీసుకుంటాం. – శివశంకర్, డీటీ, కేటీదొడ్డి



పాతపాలెం- గంగన్‌పల్లి రోడ్డులో ముళ్లపొదల మధ్యన బావి

మెరుగైన విద్యా బోధన చేయాలి

మల్దకల్: విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించి వారి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ సురేష్ సూచించారు. బుధవారం మల్దకల్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి బోధన ఉండాలన్నారు. ముఖ్యంగా చదవడం, రాయడంతోపాటు ఏఐపై అవగాహన కల్పించాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు పరమన్న, పద్మమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికత ఆధారంగా బోధన సాగాలి

గట్టు: సాంకేతికతను ఉపయోగించుకొని సులభతరంగా విద్యా బోధన ఉండాలని గట్టు కాంప్లెక్స్ హెచ్‌ఎం నల్లారెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో డిజిటల్ లిటరసీ, కృత్రిమ మేథస్సు (ఏఐ)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఉపాధ్యాయుడు కృత్రిమ మేథస్సు (ఏఐ) గురించి అవగాహన చేసుకొని, నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బోధించాలని కోరారు. విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ హాజరు, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతి, ఎఫ్ఏ-1 ఫలితాలు, తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ అప్‌లోడ్ చేయాల్సిన అంశాలు, మధ్యాహ్న భోజన వివరాల నమోదు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ శ్రీకాంత్, మహేష్, సీఆర్పీ శ్రీధర్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గట్టు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కాంప్లెక్స్ సమావేశం

ధరూరు: మండలంలోని ఉప్పేరులో కాంప్లెక్స్ హెచ్‌ఎం సాయన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవీందర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐపై ప్రతి ఉపాధ్యాయుడు అవగాహన పెంచుకోవాలన్నారు. కృత్రిమ మేధ ద్వారా విద్యార్థులకు సులభతరంగా బోధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ తుది జాబితా విడుదల

అలంపూర్/ఇటిక్యాల: అలంపూర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల ఓటర్ల తుది జాబితాను ఎంపీడీఓ పద్మావతి బుధవారం విడుదల చేశారు. ఇటీవల ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలపై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం తుది జాబితాను మండల కార్యాలయంలో విడుదల చేశారు. మండలంలో 6 ఎంపీటీసీ స్థానాలు, జెడ్పీటీసీ స్థానానికి 17,375 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మహిళా ఓటర్లు 8,793 కాగా పురుష ఓటర్లు 8,582 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీ స్థానాల వారీగా మొత్తం 32 పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.

* ఇటిక్యాల మండలంలోని 7 ఎంపీటీసీ, 1 జెడ్పీటీసీ స్థానాలకు తుది ఓటర్ జాబితాను ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జయరాములు విడుదల చేశారు. మండలంలో మొత్తం 34 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 18,969 ఓటర్లు ఉండగా పురుషులు 9,382 స్త్రీలు 9,586 మంది, ఇతరులు ఒకరు ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఇటిక్యాలలో తుది జాబితాను విడుదల చేస్తున్న అధికారులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మల్దకల్: మండలంలోని తాటికుంట గ్రామానికి చెందిన రాముడు, సంధ్య ఇటీవలే చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో వారి సంతానం అనాథలుగా మిగిలారు. వి షయం తెలుసుకున్న గద్వాలకు చెందిన మాన వ సేవే మాధవ సేవ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు రామాంజనేయులు, శ్రీనివాస్, పద్మారె డ్డి, శేఖర్, దామలక్ష్మి నారాయణ మిత్రబృందం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులకు రూ.31 వేల విలువైన నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ని ర్వాహకులను గ్రామస్తులు అభినందించారు. కా ర్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, భా నుప్రకాష్‌రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు, జయ న్న, పద్మారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న సంస్థ సభ్యులు

పిల్లల చేత పనులు చేయిస్తే చర్యలు

గట్టు: బడిఈడు పిల్లల చేత పొలాల్లో పనులు చేయిస్తే చర్యలు తప్పవని కాంప్లెక్స్ హెచ్‌ఎం నల్లారెడ్డి హెచ్చరించారు. బుధవారం గట్టు, సల్కాపురం, రాయాపురం గ్రామాల్లో బడిమానేసి పొలాల్లో పనులు చేస్తున్న చిన్నారులను గుర్తించి, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అశ్విని, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



పొలంలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

కళాబృందం అవగాహన

ధరూరు: మండల కేంద్రంలో బుధవారం రాత్రి పోలీస్ కళా బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైం, సీసీ కెమెరాల వినియోగం, పోక్సో కేసులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా



కేటీదొడ్డి: అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మండలంలోని పాగుంట గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. కర్ణాటక రాష్ట్రం సరిహద్దు ఊట్కూర్ నుంచి పాగుంట గ్రామానికి సిమెంట్ ఇటుకలతో వస్తున్న ట్రాక్టర్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు అదుపుతప్పి పక్కనే ఉన్న పంట పొలంలోకి దూసుకెళ్లింది. ట్రాక్టర్ ఇంజిన్ కింద ఇరుక్కుపోగా డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు.

పేకాట స్థావరంపై దాడి

ఇటిక్యాల: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన ఘటన మండల పీఎస్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ రవినాయక్ తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని ఉదండాపురం గ్రామ శివారులో కొందరు పేకాట ఆడుతున్నారన్నా సమాచారం మేరకు దాడి చేశామన్నారు. దాడిలో 7 మందిని అదుపులోకి తీసుకోని వారి వద్ద రూ.2,730 నగదు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

తల్లి పేరున మొక్క నాటాలి



ధరూరు: ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో మొ క్క నాటాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



ఎర్రవల్లి: మండల కేంద్రంలోని ఏకోల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆచార్య స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఘట్‌కేశ్వర్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబర్చినట్లు తెలిపారు. పోటీల్లో ప్రథమస్థానం మోహన్‌కుమార్ గోల్డ్‌మెడల్, ద్వితీయ స్థానం గీతశ్రీ సిల్వర్ మెడల్, తృతీయ స్థానం చరణ్, వినయ్ బ్రాంచ్ మెడల్‌ను సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులను వైస్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

చైల్డ్‌రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్‌కు సన్మానం

ఎర్రవల్లి: రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని ఆమె కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ రాధారెడ్డి నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు బజారి తదితరులు పాల్గొన్నారు.

ఒక పిడుగు.. మూడు కుటుంబాల్లో విషాదం

- ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

అయిజ: ఒక పిడుగుపాటు మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటూ తమ వృద్ధాప్యంలో తోడుంటాడని భావించిన ఆ తల్లిదండ్రులకు పిడుగుతో మృతి చెందిన కొడుకును చూసి గుండెలు పగిలాయి.

మూడు కుటుంబాలకు శోకం ...

పిడుగుపాటుకు గురై ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు స్వల్పంగా గాయపడిన ఘటన మండలంలోని భూంపురం శివారులో జరిగింది. గ్రామానికి చెందిన తిమ్మప్ప పొలంలో సీడుపత్తి పంటను క్రాసింగ్ చేసేందుకు 7 మంది కూలీలు వెళ్లారు. సాయంత్రం వర్షం కురువడంతో నీడకోసం తాటిచెట్టు కిందకు వెళ్లారు. అదే సమయంలో తాటిచెట్టుపై పిడుగు పడడంతో చెట్టు కింద ఉన్న సర్వేష్ (18), పార్వతి (35) పులికల్ గ్రామానికి చెందిన సౌభాగ్య(38) అస్వస్థతకు గురయ్యారు. స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. అదే విధంగా భూంపుర గ్రామానికి చెందిన భార్యాభర్తలు రాజు, జ్యోతి, తిమ్మప్ప, కావ్యకు స్వల్ప గాయాలయ్యాయి. వారికి గద్వాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. అయిజలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి వద్ద భూంపురం, పులికల్ గ్రామస్తులు పెద్ద మొత్తంలో గుమికూడడంతో పోలీసులు అక్కడకు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మృతి చెందిన పార్వతికి భర్త నాగన్నగౌడ్ (దివ్యాంగుడు), కొడుకు, ఇద్దరు కుమార్తెలు, సర్వేష్‌కు తండ్రి, ఇద్దరు సోదరిమణులు, పులికల్ గ్రామానికి చెందిన సౌభాగ్యకు భర్త తిమోతి, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు. ఈ ఘటనతో భూంపురం, పులికల్ గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



అస్వస్థతకు గురైన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

నాణ్యతతో గడువులోగా నిర్మించాలి

గట్టు: పంచాయతీ భవన నిర్మాణ పనులు నాణ్యతతో గడువులోగా నిర్మించాలని మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ముచ్చోనిపల్లె గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.20 లక్షలు మంజూరైనట్లు మాజీ ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మానస, పీఆర్ఏఈ రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ నర్సింహులు, చిన్న గోవిందు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, ఎంపీఓ రవికుమార్, హౌసింగ్ ఏఈ, అనిల్ కుమార్, కార్యదర్శి లక్ష్మణ్ పరిశీలించారు. చిన్నోనిపల్లె పునరావాస కేంద్రానికి 132 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, కేవలం 72 మాత్రమే ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. పునరావాస కేంద్రంలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించని వారు త్వరగానే పనులు ప్రారంభించాలని కోరారు. నిర్మాణాలు ప్రారంభించక పోతే రద్దయ్యే అవకాశాలు ఉన్నటు పేర్కొన్నారు.



భూమిపూజలో మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్

ఎస్టీయూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

కేటీదొడ్డి: ఎస్టీయూటీఎఫ్ మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు యూసుఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాటి లక్ష్మణ్ తెలిపారు. ఎన్నికకు జిల్లా కార్యదర్శి సుదర్శన్ పరిశీలకుడిగా, గద్వాల మండల అధ్యక్షుడిగా భీమన్న, ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండల అసోసియేట్ అధ్యక్షుడిగా రాంబాబు, ఎంపీహెచ్ఎస్, కేటీదొడ్డి, మండల అధ్యక్షుడిగా వీరేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలకుంట, ఉపాధ్యక్షులుగా ప్రతాప్, ఎంపీహెచ్ఎస్ కేటీదొడ్డి, గోపీనాథ్, పరుశరాముడు, మహిళా ఉపాధ్యక్షురాలుగా లక్ష్మీదేవి, చింతలకుంట, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు, కొండాపురం, సంయుక్త కార్యదర్శులుగా లోక్యానాయక్, ఇర్కిచేడు, మహిళ కార్యదర్శిగా ఆయేషా, కోశాధికారిగా రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా విజయభాస్కర్, శంకర్‌నాయక్, ఇస్మాయిల్, అమరేష్ బాబును ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

గట్టు: ఎస్టీయూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం గద్వాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. గట్టు మండల అసోసియేట్ అధ్యక్షుడిగా రవికుమార్(చాగదోన), మండల అధ్యక్షుడిగా నర్సింహులు(గట్టు), ఉపాధ్యక్షుడిగా బద్రుద్దీన్ (రాయాపురం), ప్రధాన కార్యదర్శిగా రాజన్న(తుమ్మలచెరువు), సహాయ కార్యదర్శులుగా మల్లికార్జున్, మధుసూదన్, కోశాధికారిగా రాజేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రఘు(మాచర్ల), వెంకటేశ్వర్లు(గట్టు), ఖాజామీర్ (రాయాపురం) ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ



అలంపూర్‌లో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు

సాక్షి నెట్‌వర్క్: వీరనారి చాకలి ఐలమ్మ పోరాట యోధరాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. జిల్లా వ్యాప్తంగా చాకలి ఐలమ్మ వర్థంతిని బుధవారం నిర్వహించారు. అలంపూర్ మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే విజయుడు పూల మాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. భూస్వామ్య వ్యవస్థ, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని పలువురు కొనియాడారు. ప్రజా పోరాటాలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా ఉద్యోగ సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ్మా, రజక సంఘం అధ్యక్షుడు వేణు, కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, నరహరి, నరసింహులు, శ్రీనువాసులు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ప్రోగ్రాం అధికారి కేఎస్‌డీ రాజు, సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు వీవీ నర్సింహ, ఐద్వా జిల్లా కార్యదర్శ నర్మద సీపీఐ కార్యదర్శి రంగన్న, పంచాయతీ కార్యదర్శి శుభావతి, నాయకులు చక్రధర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు రాజు, రాంబాబు, కృష్ణయ్య, లక్ష్మన్న, వెంకటేష్‌యాదవ్, జోగులరవి, మధు నాయుడు, వివిధ గ్రామాల రజకులు పాల్గొన్నారు.



షాబాద్‌లో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గట్టులో ..



ఎల్కూరులో పాల్గొన్న సీపీఐ నాయకులు



రాజోళిలో..



ఎర్రవల్లిలో..